Digital, tmedia.net.in

# టీ-మీడియా

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సామాజికం.. ప్రజల పక్షం...

11వ వార్షికోత్సవం 2016 - 2026
మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!

సంపుటి : 200
సంచిక : 300
పేజీలు : 3

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

గురువారం, జులై 02, 2026



## సమస్యల పరిష్కారంలో పాలకలు విఫలం

### -ఎమ్మెల్యే కూనంనేని

**టీ మీడియా జులై 1, కొత్తగూడెం :** ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని, ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, సిపిఎం, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ మాస్ లైన్ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎవరినైనా ప్రశ్నిస్తానన్నారు. పాలక ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వాలను కొలగొట్టేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు.సర్ పేరుతో ఓట్లను తొలగించి తమకు అనుకూలమన్న ఓటర్లను మాత్రమే చేర్చే ప్రక్రియ చేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని, జీవో నెంబర్ 76 ను పునరుద్ధరించి ఇంటి పట్టాలు మంజూరు చేయాలన్నారు. పేదల పక్షాన పోరడడానికి తాను ఎప్పుడు సిద్ధమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, ముత్యాలు, విశ్వనాథం, తుపాకుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఆలియా తండాకు ఎంపీ రఘురామరెడ్డి వరం..

**హ్యాండ్‌బోరు నిర్మాణానికి శంకుస్థాపన**

**సింగరేణి మండల అభివృద్ధికి కేంద్ర నిధుల వినియోగంలో ఎంపీ ముందంజ**

**ఇమ్మడి తిరుపతిరావు**



**టీ మీడియా,జులై01,సింగరేణి(కారేపల్లి):** సింగరేణి మండలంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఖమ్మం ఎంపీ రఘురామరెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఇమ్మడి తిరుపతిరావు అన్నారు.ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆలియా తండాలో తీవ్ర తాగునీటి సమస్య నెలకొనడంతో గ్రామ సర్పంచ్ వరలక్ష్మి--రాజు ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా,వెంటనే స్పందించిన ఎంపీ హ్యాండ్‌బోరు మంజూరు చేసినట్లు తెలిపారు.హ్యాండ్‌బోరు నిర్మాణానికి 3లో

## కమ్యూనిటీ ఆసుపత్రిని

# తనిఖీ చేసిన కలెక్టర్

**విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు**

**టీ మీడియా జులై 1, అశ్వారావుపేట :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని డాక్టర్లు, ఇతర సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి వారి హాజరు, విధుల నిర్వహణపై ఆరా తీశారు. ఆసుపత్రి సిబ్బంది ఎన్ని షిఫ్టుల్లో విధులు నిర్వహిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆసుపత్రిలోని వివిధ వార్డులను పరిశీలించిన కలెక్టర్, ప్రసూతి వార్డులో చికిత్స పొందుతున్న మహిళల సంఖ్య, వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. డయాలసిస్ వార్డును సందర్శించి మూడు షిఫ్టుల్లో రోగులకు డయాలసిస్ సేవలు అందిస్తున్నట్లు వైద్యులు వివరించారు. జనరల్ వార్డులో చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి వైద్య సేవల నాణ్యత, మందుల లభ్యత, వైద్యులు, సిబ్బంది స్పందనపై ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు. రోగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులు, ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటామని



హెచ్చరించారు.తదుపరి అశ్వారావుపేట గిరిజన బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన, పోషకాహారం అందించాలని వార్డెన్‌కు సూచించారు. వసతి గృహంలో పరిశుభ్రత, తాగునీరు, పారిశుద్ధ్యం, ఇతర మౌలిక సదుపాయాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా వసతి గృహం భవనం పైకప్పు నుంచి వర్షపు నీరు లీకేజీ అవుతున్న విషయాన్ని కలెక్టర్ గమనించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంటనే పైకప్పుకు మరమ్మతులు చేపట్టాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, 3లో

# పొలాల్లో చీరల 'సింగిడి'

**నారుమడుల సంరక్షణకు మిర్చి రైతుల ప్రయాస**

**టీ మీడియా జులై 1, జూలూరుపాడు:** ప్రకృతి కన్నెర్ర చేసినా, కాలం కలిసి రాకపోయినా అన్నదాత తన ఆరాటాన్ని, పోరాటాన్ని ఆపడం లేదు. ఒకవైపు ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం పూర్తిగా తగ్గిపోవడం, మరోవైపు బోరు బావుల్లో నీటి మట్టాలు అడుగంటి పోతుండడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల రైతాంగం పంటను కాపాడుకునేందుకు అపర భగీరథ ప్రయత్నం చేస్తోంది. నర్సరీలలో మిర్చి నారు పెంచడానికి విపరీతమైన ఖర్చులు అవుతుండడంతో ఆ భారాన్ని భరించలేక రైతులు తమ పొలాల్లోనే నేరుగా నారుమడులు సిద్ధం చేసుకుంటున్నారు. మండలంలోని అనంతారం, గుండెపూడి, జూలూరుపాడు, వినోబా నగర్, పాపకొల్లు, బేతాళపాడు తదితర గ్రామాల్లోని మిర్చి రైతులు ప్రస్తుతం నారుమడులు పోస్తూ ఈ వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టారు.తీవ్రమైన ఎండలు, వాతావరణంలో వేడి కారణంగా విత్తనాలు మొలకెత్తే ముందే మడులలోని తేమ శాతం ఆరిపోకుండా ఉండేందుకు రైతులు పాత చీరలను కప్పుతున్నారు. ఈ పద్ధతి వల్ల భూమిలో తేమ ఆరిపోకుండా ఉండటంతో పాటు, విత్తనాల మొలక శాతం గరిష్టంగా వస్తుందని రైతులు నమ్మకంగా చెబుతున్నారు. ?పెట్టుబడులు పెరిగిపోయి,



ఎరువులు, పురుగు మందుల ఖర్చులు అధికమై, సకాలంలో వర్షాలు కురవక నష్టాల్లో ఉన్న రైతులకు ఈ తక్కువ ఖర్చుతో కూడిన ఉపాయం ఎంతో మేలు చేస్తోందని రైతు పేర్కొంటున్నారు. ప్రస్తుతం పొలాల్లో వరుసగా పరచిన పాత చీరలు ఒక అద్భుతమైన రంగుల సింగిడిని తలపిస్తున్నాయి. రహదారుల గుండా వెళ్లే ప్రయాణికులను ఈ దృశ్యాలు ఎంతగానో ఆకట్టుకుంటూ ఆనందాన్ని కలిగిస్తున్నాయి.సంక్షోభంలోనూ సాగును ముందుకు తీసుకెళ్తున్న అన్నదాతల సృజనాత్మకతకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఎల్‌నినో ప్రభావం వల్ల నీటి లభ్యత తగ్గుతున్న తరుణంలో నారుమడుల సంరక్షణకు, తక్కువ నీటితో సాగయ్యే ఆధునిక పద్ధతులపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు క్షేత్రస్థాయిలో ఇలాంటి అవగాహన కల్పించాల్సి ఉంది. నర్సరీలలో అధిక ధరల భారాన్ని మోయలేక రైతులు పొలాల్లోనే నారు పోసుకుంటున్న తరుణంలో ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో చిన్న, సన్నకారు రైతులకు ప్రభుత్వం తరపున విత్తన లేదా మల్చింగ్ షీట్లు సబ్సిడీలో అందజేయాలని రైతులు కోరుతున్నారు.

## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసినవాసం వెంకటేశ్వర రెడ్డి

**టీ మీడియా,జులై1,ఖమ్మం:**కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం) గోడౌన్‌ను బుధవారం రాష్ట్ర ఎన్నికల సంఘం అదనపు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వాసం వెంకటేశ్వర రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి తనిఖీ చేశారు. గోడౌన్‌లో భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఈవీఎం, వీవీప్యాట్ యంత్రాలు భద్రపరిచిన గదుల సీల్స్‌ను పరిశీలించారు. గోడౌన్ భద్రతకు సంబంధించిన నమోదు పుస్తకాన్ని (సెక్యూరిటీ రిజిస్టర్) తనిఖీ చేసి, విధి నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.గోడౌన్ పరిసరాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి, 24 గంటల పాటు నిఘా వ్యవస్థ సమర్థంగా పనిచేసేలా నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. అగ్నిప్రమాదాల నివారణకు ఏర్పాటు చేసిన ఫైర్ అలారం వ్యవస్థ, అగ్నిమాపక యంత్రాల పనితీరు, వాటి నిర్వహణ పరిస్థితిని పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీసీ కెమెరాల పనితీరును నిరంతరం పరిశీలిస్తూ, భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని సెక్యూరిటీ గార్డులు, ఎన్నికల శాఖ అధికారులకు తెలిపారు.ఈ తనిఖీలో ఎస్డీసి సదానందం, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, ఎన్నికల విభాగ డిటి అన్సారీ, అధికారులు, వున్నారు.



# వీబీజీ--రామ్‌జీ బిల్లును రద్దు చేయాలి

**ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసనలు..**

**కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై విమర్శలు**



**టీ మీడియా,జులై01,సింగరేణి(కారేపల్లి):** పేదలకు ఉపాధిని దూరం చేసే వీబీజీ--రామ్‌జీ బిల్లును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) అనుబంధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం కారేపల్లి తహసీల్దార్ కార్యాలయంతో పాటు ఎర్రబోడు,మాణిక్యారం,విశ్వనాథపల్లి,గాంధీనగర్ ,గాదెపాడు గ్రామపంచాయతీ కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు,సీఐటీయూ మండల కన్వీనర్ కే.నరేంద్ర,రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జా రామారావు మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ వీబీజీ--రామ్‌జీ పేరుతో కొత్త విధానాన్ని తీసుకురావడం వల్ల పేదలకు ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయని ఆరోపించారు.కొత్త విధానంలో 60 శాతం నిధులను కేంద్రం,40 శాతం నిధులను రాష్ట్రం భరించాలని ప్రతిపాదించడం ద్వారా ఉపాధి హామీ పథకం పట్ల కేంద్రం తన బాధ్యత నుంచి తప్పించుకుంటోందని విమర్శించారు.అలాగే కార్మిక హక్కులను హరిస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయడంలో విఫలమైందని,ప్రత్యేక విద్యుత్ పంపిణీ సంస్థ ఏర్పాటు ద్వారా ఉచిత విద్యుత్‌కు భంగం కలిగే పరిస్థితులు సృష్టిస్తున్నారని ఆరోపించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ నిరసన కార్యక్రమంలో వ్యకాస మండల అధ్యక్షుడు కేసగాని ఉపేందర్,కార్యదర్శి యనమనగండ్ల రవి,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు శనగ రాంబాబు,కార్యదర్శి కేలోతు రవి,రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జా రామారావు,మేష్ తదితరులు పాల్గొన్నారు.



## బస్సు ఢీకొట్టడంతో బైక్‌పై పడిన ఆటో

**టీ మీడియా జులై 1, తిరుమలాయపాలెం:** తిరుమలాయపాలెం మండలం లో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అందుకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని సుబ్లేడు గ్రామానికి చెందిన గడ్డం అనిల్ రెడ్డి (28) అనే యువకుడు బుధవారం మోటార్ సైకిల్ పై ఖమ్మం వెళుతున్నాడు. ఈ క్రమంలోనే పాత ఇనుము ట్రాలీ ఆటో అనిల్ రెడ్డి బైక్ ముందు వెళ్తుంది. అదే సమయానికి ఖమ్మం నుండి మరిపెడ బంగ్లా వైపుకు ఆర్టీసీ బస్సు వెళ్తుంది. మార్గం మధ్య కొక్కిరేణి డొంక, హెచ్ పి పెట్రోల్ బంక్ సమీపంలోకి రాగానే, బంగ్లా వైపు వెళ్తున్న బస్సు, ఖమ్మం వైపు వెళ్తున్న ట్రాలీ ఆటో రెండు ప్రమాదవశాత్తు ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ప్రమాదం దాటికి నుజ్జునుజ్జయిన ఆటో పైకి గాల్లోకి ఎగిరి వెనకాల వస్తున్న అనిల్ రెడ్డి బైక్ పై పడింది. ఒళ్ళు గుగ్గురు పొడిచేలా ఉన్న ఈ భయానక ప్రమాదంలో అనిల్ రెడ్డి స్వల్ప గాయాలతో బయటపడటం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇదిలా ఉంటే ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరికి గాయాలు అయినట్లు తెలుస్తుంది. ప్రమాదంపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.



## జయమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి న గుండాల కృష్ణ

**టీ మీడియా జులై 1, ఖమ్మం:** నగరం లోని గాంధీ నగర్ ప్రాంతానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త మలిశెట్టి వెంకటేశ్వర్లు సతీమణి జయమ్మ బుధ వారం మరణించింది.విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.అనంతరం భర్త వెంకటేశ్వర్లు, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు కొత్తా సీతారాములు,కనకం భద్రయ్య,కస్తూరి లక్ష్మీనారాయణ,జెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## త్రాగునీరు అందిస్తాం

**-ఇరిగేషన్ సి ఈ వెంకటేశ్వర్లు.**

**టీ మీడియా జులై 1, పాలేరు:**ప్రజలు ఇబ్బందులు పడకుండా సరిపడా త్రాగునీరు అందిస్తామని నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ మంగళ పూడి వెంకటేశ్వర్లు అన్నారు. పాలేరు రిజర్వాయర్ వద్ద జరుగుతున్న ఎడమ కాలువ గేట్ల మరమ్మత్తు పనులను, ఇంఫాల్, అవుట్ఫాల్ రెగ్యులేటర్ కాలువలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలేరు రిజర్వాయర్ ద్వారా ఖమ్మం సూర్యాపేట మహబూబాబాద్ వరంగల్ జిల్లాల ప్రజలకు సరిపడ త్రాగునీరు అందించేందుకు రిజర్వాయర్ను పూర్తిస్థాయి నీటిమట్టం 23 అడుగుల వరకు నింపుతామని ఆయన పేర్కొన్నారు. వాతావరణ ప్రతికూల పరిస్థితులు ఏర్పడినందున శ్రీశైలం నాగార్జునసాగర్ డ్యాముల్లో నీరు నిల్వలేదని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు అయితే పాలేరు రిజర్వాయర్ నీటిని వ్యవసాయ సాగుకు ఇవ్వకుండా ఉంటే, ప్రజల త్రాగునీటి కోసం మరో ఐదు నెలల పాటు ఇబ్బందులు ఏమాత్రం తలెత్తవని ఆయన సవివరంగా చెప్పారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా 4000 క్యూసెక్కుల నీరు పాలేరు రిజర్వాయర్ కు చేరుతుండగా,, ప్రస్తుతం పాలేరు రిజర్వాయర్ 21 అడుగుల నీటిమట్టంకు పైగా చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## విబిజిరామ్‌జి పథకాన్ని వెంటనే రద్దు చేయాలి

**-సాదుల శ్రీనివాస్**

**టిమీడియా ,జులై1,కురవి :**మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం 2006లో చేసిన చట్టాన్ని నేటికీ కొనసాగించాలని వి బి జి రామ్ జి పథకాన్ని వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు.కురవి మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సాదుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కర్షకుల రైతుల సమస్యలను పరిష్కరించకుండా భూస్వాములకు అనుకూలమైన కార్పొరేట్లకు అనుకూలమైన చట్టాలను తీసుకొస్తూ నిత్యవసర వస్తువుల ధరలు భారీగా పెంచి కార్పొరేటు వాళ్లకు లక్షల కోట్ల మాఫీ చేస్తూ తినటానికి తిండి లేని ఉంటానికి ఇల్లు లేని పరిస్థితి కల్పిస్తున్న బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ వెంటనే గద్దె దిగాలని ప్రజలు గద్దె దింపాలని డిమాండ్ చేశారు గ్రామంలోని వ్యవసాయ కూలీలకు సిఐటియు కార్మిక రంగం మరియు రైతులందరూ కూడా మద్దతు ఇవ్వాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గందసరి శ్రీనివాస్ విశ్వకర్మ సంఘం నాయకులు కట్ల కృష్ణయ్య సీతయ్య కార్మిక సంఘం నాయకులు ముత్తయ్య గారు ఎస్ఎఫ్ఐ నాయకులు గంధసిరి జ్యోతిబసు పాల్గొన్నారు.







## స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో జాతీయ వైద్యుల దినోత్సవం

**టీ మీడియా,జూలై1,ఖమ్మం:** వైద్యాన్ని మహా యజ్ఞంగా భావించి తన వద్దకి వచ్చిన ప్రతి ప్రాణాన్ని కంటికి రెప్పలా కాచుకునే ప్రత్యక్ష దైవం వైద్యుడే అని స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరెస్పాండంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు పలు స్కిట్ లు ప్రదర్శించి,మానవ జీవితంలో వైద్య వృత్తి గొప్పతనాన్ని చాటి చెప్పారు.ఉపాధ్యాయులు చిన్నారులకి వైద్యులు ఎంత విలువైన వారు అనేది వివరించారు .అనంతరం స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలోని పేరెంట్స్ మరియు వైద్య వృత్తి లో రాణిస్తూ,రోగులకు విశేష సేవలు అందిస్తున్న పలువురు వైద్యులకి మెమెంటో లతో సత్కరించటం జరిగింది.



## ఏకలవ్య వారసులకు కార్పొరేషన్ ఇవ్వాలి

**టిమీడియా, జులై1, కురవి:**ప్రత్యేకంగా ఏకలవ్య వారసులకు కార్పొరేషన్ ఇవ్వాలని ప్రదేశ్ ఎరుకల సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు పేరు వీరస్వామి డిమాండ్ చేశారు. బుధవారం సీరియల్ మండల కేంద్రంలో ఏకలవ్యుడి విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఏకలవ్య వారసులకు నేటి వరకు కూడా ఎంపీ ఎమ్మెల్యే. ఎమ్మెల్సీ పదవులు ఇవ్వలేదు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఏకలవ్యులకు అర్హులైన వారిని గుర్తించి ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలన్నారు హక్కుల కోసం ఏకలవ్య వారసులు పార్టీలకతీతంగా ముందుండి పనిచేయాలని కోరారు.కార్యక్రమంలో స్థలదాత సత్య నరసన్న,విగ్రహ దాత మక్కా వెంకన్న, సర్పంచి రమణమ్మ, ఉప్పలయ్య, బాబు బాబు మహేష్ కృష్ణయ్య నరేష్ గుట్ట స్వామి ప్రశాంతు మల్లయ్య పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో జీఎస్టీ పై అవగాహన సదస్సు

**టీ.మీడియా, జూలై1,చింతూరు:**చింతూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో బుధవారం జీఎస్టీ పై అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. రత్న మాణిక్యం తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ ముల్లి శేఖర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 2017 జూలై 1 నుండి దేశవ్యాప్తంగా వస్తువులు మరియు సేవల పన్ను ( జీఎస్టీ ) అమల్లోకి రావడం తో ప్రతి సంవత్సరం జీఎస్టీ దినోత్సవం జరుపుకోవాలని, “ఒకే దేశం – ఒకే పన్ను” అనే నినాదంతో పాత పరోక్ష పన్నులన్నింటినీ కలిపి ఈ విధానాన్ని తీసుకొచ్చారు. దీని ద్వారా వ్యాపారాలు సులభతరం అయ్యాయన్నారు. వాణిజ్య శాస్త్ర విభాగధిపతి జి.హారతి మాట్లాడుతూ భారతదేశంలో కేంద్ర పన్ను ( సి జి ఎస్ టి ), రాష్ట్ర పన్ను ( ఎస్ జి ఎస్ టి ), అంతర్రాష్ట్ర పన్ను ( ఐ జి ఎస్ టి ) అనే రకాలు ఉంటాయని,భారతదేశంలో జీఎస్టీ పన్నులకు 5 ప్రధాన శ్లాబులు 0%, 5%, 12%, 18%, మరియు 28% సామాన్య వినియోగదారుల కొరకు వీటిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు జి. వెంకట్రావు, ఎస్.అప్పనమ్మ, కె.శైలజ, డా.వై. పద్మ, డా. కె. శకుంతల,ఎమ్. నాగమోహన్ రావు,ఆర్.మౌనిక, ఎన్ ఆనంద్, బి.శ్రీనివాసరావు, జి. సాయికుమార్,కేవీఎల్ లక్ష్మీప్రసన్న కుమారి, ఆర్. కిరణ్మయి, కె. కీర్తి అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.





## హలంపట్టిన మావోయిస్ట్ సభ్యురాలు

**టీ మీడియా జులై 1, చర్ల :**మావోయిస్టు పార్టీలో డివిజన్ కమిటీ సభ్యురాలుగా చేతిలో తుపాకీ పట్టి అడవులలో తిరిగిన యువతి నేడు హలంపట్టి పొలం పనులలో నిమగ్నమై కనిపిస్తుంది.. చర్ల మండలం,మారుమూల గిరిజన గ్రామం రాళ్ళాపురానికి చెందిన పొడియం లక్ష్మి (28) కొన్నేళ్ల కిందట కుటుంబాన్ని వదిలి సాయుధ పోరాట బాట పట్టింది..మావోయిస్టు పార్టీలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ సభ్యురాలుగా పనిచేసి ఇటీవల డీజీపీ ఎదుట లొంగిపోయింది..నాడు తన అమ్మమ్మ వద్ద ఉంటూ పోడుభూములో హలంపట్టి పొలం దున్నుతూ అడవి ఉత్పత్తుల సేకరణలో నిమగ్నమై ఉంది..ప్రభుత్వం ప్రకటించిన 4 లక్షల రికార్డును అందిస్తే తన ఉపాధికి బాటలు వేసుకుంటానని ఆమె ప్రభుత్వాన్ని కోరుతుంది.




## నీటి ఎద్దడి నివారణకు కోమట్లగూడెంలో హ్యాండ్ బోర్లకు మరమ్మతులు

**టీ మీడియా,జులై01,సింగరేణి(కారేపల్లి):**కోమట్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలో తాగునీటి సమస్య తలెత్తకుండా గ్రామ సర్పంచ్ ఎరిపోతు జయప్రద ఆధ్వర్యంలో బుధవారం హ్యాండ్ బోర్లకు మరమ్మతులు చేపట్టించారు.మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిన సమయంలో గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యగా ఈ మరమ్మతులు నిర్వహించినట్లు సర్పంచ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,గ్రామంలో పారిశుద్ధ్యం,తాగునీటి సరఫరా విషయంలో ఎలాంటి రాజీ ఉండదన్నారు.ప్రజలకు ఎప్పటికప్పుడు మౌలిక వసతులు అందేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు.గ్రామాభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్లు,డ్రైనేజీ నిర్మాణ పనులను కూడా ప్రాధాన్యత క్రమంలో చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,గ్రామపంచాయతీ సిబ్బంది,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## విపత్తులను ఎదుర్కోవడానికి ముందస్తు ప్రణాళిక

**-అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**టిమీడియా ,జులై1,ఖమ్మం:**విపత్తులను ఎదుర్కోవడానికి ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విపత్తుల నిర్వహణ, ముందస్తు సన్నద్ధత చర్యలపై ఎన్డీఆర్ఎఫ్ (జాతీయ విపత్తు స్పందన దళం) అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారీ వర్షాలు, వరదలు, ఇతర ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించేందుకు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. జిల్లాలో ప్రమాదకర ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అవసరమైన సహాయక చర్యలకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో రక్షణ చర్యలు, సహాయక బృందాల మోహరింపు, పడవలు, లైఫ్ జాకెట్లు, అత్యవసర సామగ్రి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి ఏర్పడినా తక్షణమే స్పందించేలా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, జిల్లా యంత్రాంగం, పోలీసు, అగ్నిమాపక, వైద్య, రెవెన్యూ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.గత వరదల అనుభవంతో అధికారులు పకడ్బందీ కార్యాచరణ చేయాలని కలెక్టర్ అన్నారు. ఎన్డీఆర్ఎఫ్ కు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి రామ్మూర్తి, కలెక్టరేట్ ఓఎస్డీ వెంకటేశ్వర్లు, స్టేషన్ ఫైర్ అధికారి రామిరెడ్డి, ఎన్డీఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ బిటన్ సింగ్, కానిస్టేబుల్స్ సందీప్ రెడ్డి, ఆంజనేయులు నాయక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ ఆసుపత్రిని

గిరిజన సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు సురక్షితమైన, అనుకూలమైన వాతావరణంలో వసతి కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు వెంటనే చేపట్టాలని సూచించారు.

# సర్పంచ్ చొరవతో తెరుచుకున్న ప్రభుత్వ పాఠశాల

**-ఐదేళ్ల తర్వాత మళ్లీ మోగిన బడి గంట**

**టీ మీడియా,జులై01,సింగరేణి(కారేపల్లి):**విద్యార్థుల కొరతతో ఐదేళ్ల క్రితం మూతపడిన గంగారంతండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గ్రామ సర్పంచ్ నూనావత్ కిరణ్ కుమార్ చొరవతో మళ్లీ తెరుచుకుంది.ప్రభుత్వ పాఠశాలను పునరుద్ధరించాలనే సంకల్పంతో గ్రామస్తులు,తల్లిదండ్రులను ఒప్పించి,విద్యాశాఖ అధికారులతో సమన్వయం చేయడంతో బుధవారం పాఠశాలను తిరిగి ప్రారంభించారు.గంగారంతండా గ్రామానికి చెందిన పలువురు తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇంగ్లీష్ మీడియం విద్య అందించాలనే ఉద్దేశంతో సుమారు 10 కిలోమీటర్ల దూరంలోని కారేపల్లి ప్రైవేట్ పాఠశాలలకు పంపుతున్నారు.దీంతో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు లేక మూతపడింది.విద్యావంతుడైన గ్రామ సర్పంచ్ నూనావత్ కిరణ్ కుమార్,దివంగత వ్యవసాయ శాస్త్రవేత నూనావత్ అశ్విని జన్మించిన గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉండాలనే లక్ష్యంతో గ్రామ ప్రజల్లో అవగాహన కల్పించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాల గురించి తల్లిదండ్రులకు వివరించి,తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించేలా ప్రోత్సహించారు.అనంతరం విద్యాశాఖ అధికారులతో చర్చించి ఐదేళ్లుగా మూతపడిన పాఠశాలను తిరిగి ప్రారంభించేలా చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి దుగ్గిరాల జయరాజు మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు,యూనిఫాంలు,మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలు ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు.గ్రామస్తులు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం ఉంచి తమ పిల్లలను చేర్పించాలని కోరారు.గ్రామ సర్పంచ్ చొరవతో మూతపడిన పాఠశాల మళ్లీ ప్రారంభం కావడం పట్ల గ్రామస్థులు,తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.




# అర్హులందరూ ఓటరు జాబితాలో ఉండాలి

**- వాసం వెంకటేశ్వర రెడ్డి**

**ఈ మీడియా ,జూలై 1 ,కూసుమంచి :**అర్హులైన ప్రతిఒక్కరు ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర రెడ్డి సూచించారు. జిల్లాలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను అదనపు సీఈవో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. ఈ. శ్రీజ తో కలిసి ఆయన క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. బుధవారం కూసుమంచి మండలం జుజ్జుల్ రావుపేట గ్రామంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ సరళిని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఆయన బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు), సూపర్వైజర్ల పనితీరును పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాల సేకరణ, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, ధ్రువీకరణ ప్రక్రియ, అవసరమైన పత్రాల పరిశీలన తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, దోషరహితంగా రూపొందించడమే లక్ష్యంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి అర్హుడైన ఓటరును జాబితాలో నమోదు చేయడంతో పాటు, మరణించినవారి పేర్లు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు, డూప్లికేట్ నమోదులను నిబంధనల ప్రకారం తొలగించాలని అధికారులకు సూచించారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి, ఓటర్లకు అవసరమైన అవగాహన కల్పించాలని, ఫారాలు నింపడంలో సహకరించాలని ఆయన చెప్పారు.బీఎల్‌వోలు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు నిష్పాక్షికంగా విధులు నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితా నాణ్యతను మెరుగుపరచడంలో ఎస్ఐఆర్ కీలకమని, ఈ ప్రక్రియను సమయపాలనతో అధికారులు పూర్తి చేయాలని వాసం వెంకటేశ్వర్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల తహసిల్దార్ సైదయ్య, అధికారులు, బిఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు.



# ఉచితంగా విత్తనాలు సరఫరా చేయాలి

**-అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్.**

**టీ.మీడియా,జూలై1,చింతూరు:**ఆంధ్రప్రదేశ్ లోని రైతులకు జొన్నలు, కొర్రలు,గంటెలు, మొక్కజొన్నలు, కందులు, మినుములు,బొబ్బర మొదలగు విత్తనాలు ఎరువులు పురుగు మందులు రైతులకు ఉచితంగా సరఫరా చేయాలని అఖిలభారత రైతుకూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యవర్గం జిల్లా కార్యదర్శి కుంజా దూలయ్య ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అలాగే వ్యవసాయ పరికరాలు టిల్లర్లు, ట్రాక్టర్లు, ఆయిల్ ఇంజన్లు, గడ్డపారలు తదితర వ్యవసాయ పరికరాలు సబ్సిడీదారులకు ఇవ్వాలని కోరారు. వ్యవసాయ పనుల సీజన్ ప్రారంభం అయినవేళ ఏజెన్సీలో ప్రాంతంలోని ఆదివాసీలు గత సంవత్సరం ప్రకృతి వైపరీత్యాలు సంభవించి పంటలు సరిగా దిగుబడి రాకపోవడం వల్ల దిండి గింజలు కొరతతో ఇబ్బంది పడుతున్నారన్నారు. ఎంతో కష్టపడి పండించుకున్న వ్యవసాయ పంటలకు న్యాయమైన గిట్టుబాటు ధర లభించక వ్యవసాయం చేసే రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. వ్యవసాయానికి ఉపయోగించే విత్తనాలు ఎరువులు మార్కెట్లో కొనుగోలు చేసి వ్యవసాయం చేయటం రైతులకు భారంగా మారిందన్నారు. అందువల్ల ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల్లో వ్యవసాయ విత్తనాలు ఎరువులు వ్యవసాయ పరికరాలు సబ్సిడీ ధరలకు ఇవ్వాలన్నారు. పండిన పంటలు వర్షంలో తడవకుండా కాపాడడానికి టార్పాలిన్ పట్టాలు ఇవ్వాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు జాతీయ విపత్తుల చట్టం 2005 ప్రకారం ప్రత్యేక ఆదేశాలతో నిమిత్తం లేకుండా తక్షణమే క్షేత్రస్థాయిలో పంటల నష్టాన్ని అంచనా వేయాలని, నష్టపోయిన పంటకు ఎకరానికి 50 వేల రూపాయలు నష్టపరిహారంగా సాగుదారులకు ప్రభుత్వం చెల్లించాలన్నారు. అలాగే రైతుల పండించిన వ్యవసాయ పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు సి 2о50% కనీస మద్దతు ధర ప్రకటించి చట్టబద్ధం చేయాలన్నారు.



**ఆలియా తండాకు ఎంపీ రఘురామరెడ్డి వరం..**

గ్రామ సర్పంచ్ వరలక్ష్మి--రాజు చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇమ్మడి తిరుపతిరావు మాట్లాడుతూ,ఇప్పటికే సింగరేణి మండలంలోని పలు గ్రామాలకు అభివృద్ధి పనుల కోసం ఎంపీ రఘురామరెడ్డి గణనీయమైన నిధులు మంజూరు చేశారని,రానున్న రోజుల్లో కూడా ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి పనులకు నిధులు తీసుకురావడానికి కృషి చేస్తున్నారని తెలిపారు.గ్రామాల అభివృద్ధి,ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనలో ఎంపీ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గూగులోతు సంతోష్ నాయక్,పొంగులేటి యూత్ లీడర్ జర్పుల ధోని నాయక్,ఉసిరికాయలపల్లి సర్పంచ్ వరలక్ష్మి--రాజు,మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్,ఉపసర్పంచ్ పొడుగు విజయ సత్యనారాయణ,వార్డు సభ్యులు ధరావత్ రమేష్ నాయక్,ఇస్లావత్ హనుమాన్ నాయక్,లకావత్ రాజేష్,ధరావత్ కార్తీక్,ధరావత్ మాన్సింగ్,ధరావత్ సక్రు,ధరావత్ రాంజీ,బానోత్ రాంజీ,ఇస్లావత్ వీరు నాయక్, ఉడుగుల వెంకటేశ్వర్లు,బోడ సెట్‌రామ్,రెడ్డబోయిన జగ్గయ్య,గుంపిటి నాగేశ్వరరావు,ఎల్ కోటేశ్వరరావు,గ్రామ పాల్గొన్నారు.